ఆంధ్రభూమి
ఆదివారం 7-12-1975
జనధర్మాన్వేషణ

స్వాతంత్ర్య పరిణామము

మనుష్యుడికి రెండువొళ్ళులను కాపాడుకుంటూ నడవాల్సి వస్తుంది; తన వ్యక్తిగత స్వాతంత్ర్యము-మరియు సామూహిక స్వాతంత్ర్యము. ఈ రెండూ విరుద్ధ తటములే. ఈ రెండింటిలో ఏ ఒక్కదాన్ని నిర్లక్ష్యం చేయడం మనకు శుభప్రదం కాదు.

"స్వతంత్రత" యనబడే వస్తువు మనుష్యునకు బహుమూల్యమైంది. దీనిని మనుష్యుల వ్యవహారాల్లోనే అవగతం చేసుకోవలసి వస్తుంది. దవాన్నిచ్చి ప్రాణాల్నిచ్చి తమ స్వాతంత్ర్యాన్ని విలబెట్టుకోడానికి మనుష్యుడెన్ని యుద్ధాల్ని చేయడంలేదు.

తన విశేషత్వమును సంపూర్ణము చేసుకోవడానికి ఆతడు. ఎక్కడా యెట్టి యాటంకము నొప్పుకొనడు. దీని లో ఎక్కడ యాటంకాన్ని పొందుతాడో, అక్కడే ఆతడి బాధగలుగుతుంది. అక్కడే యాతడు కోపోద్రిక్తుడౌతాడు. బుద్ధుడౌతాడు-హత్యచేస్తాడు-దొంగతనం చేస్తాడు.

కాని, మన స్వాతంత్ర్యం మాత్రం నిర్విఘ్నంగా నడవడంలేదు. ప్రపంచమంతా ఎవరికే సమస్త వస్తు సామగ్రినీ, ధనాన్నీ తీసుకొని, తమ శరీరాన్ని దృఢతరం చేసుకోవాలనుకుంటారో, వారికి గూడ స్వాతంత్ర్య ముంటుంది. మన ఇష్టానుసారంగా, కేవలం శారీరక బలంతో వారిని మన పనిలో నిమగ్నుల్ని చేయలేము. ఆ సమయంలో మన స్వాతంత్ర్యంతోపాటు, వారి స్వాతంత్ర్యత గూడ ఎగురుచిరిగుచులో నడుస్తూవుంటుంది అక్కడ మన బుద్ధి సహాయంతోనూ, విజ్ఞాన సహాయ్యంతోనూ మనమంతా ఒక ఒడంబడిక నేర్పరచుకుంటాము. అక్కడ యితరుల స్వాతంత్ర్యం కొరకు మనస్వాతంత్ర్యాన్ని పరిమాణంలో కొంచెం తక్కువ చేయకుండా వున్నట్టయితే, ఒకేసారి నిష్ఫలం చెందాల్సి వస్తుంది. ఆ సమయంలో కేవలం స్వతంత్రత నొప్పుకొని కాదు, నియమాల సంగీకరించి విజయవంతం చేయడానికి ప్రయత్నించాల్సి వుంటుంది.

కాని, యిది విడిలేక చేయాల్సి వుంటుంది, దీనిలో సుఖంలేదు. బలేసారి సుఖం కలగూడదు. దాచిన యిష్టానికి మన ప్రయోజనానికి అనుగుణంగా చేసుకోవడంలో ఏ బుద్ధి, ఏ శక్తి శ్రమ చేస్తుందో, దానిలోనే సుఖముంది. అనగా, కేవలం అనుభవించే సుఖంకన్నా, పరిశ్రమ చేయాల్సిన సుఖమే సుఖం. దీనిలో మనయొక్క స్వాతంత్ర్యత కక్షి, స్వాతంత్ర్య గౌరవాన్నీ అర్థం చేసుకోవచ్చు. బాధే లేనప్పుడు "అనుభూతి" గూడలేదు. ఈ విధంగా, ఏ అహంకారం యొక్క ఉద్దేశత్వం జనిస్తుందో, దానిలో మన విజయముంటుంది. ప్రతియోగ చేష్టలు వృద్ధి పొందుతాయి. రాళ్ళతో దీకొని, నెలయేటి వీచ్చేవిధంగా నడుచుగూడా మారి, పుష్పాంగాలనుకుంటామో, పరస్పర వాదల్లో మన పరస్పర స్వాతంత్ర్యతగూడ పుష్పాంగుతుంది.

ఏదైనా గాని. అది యుద్ధమే, బుద్ధిలో బుద్ధికి, శక్తితో శక్తికి, చేష్టలతో చేష్టలకు ప్రారంభంలో యీ "యుద్ధం" అధికంగా శారీరక బలాన్నే ఉపయోగిస్తూ వుండేది. కొట్టో-తిట్టో పనిని వెగ్గడిస్తుకొనే ప్రయత్నం చేయబడేది. దీనిద్వారా ఏది కావాలో అది నాశన మయ్యేది; ఎవరు కావాలని కోరుకుంటారో వారు గూడ నాశనమయ్యేవారు; అవస్థయానికి హద్దంటూ వుండేదికాదు. దాని తర్వాత "బుద్ధి" వికసించి, "కర్మ-కౌశలాన్ని" అవతరింప జేసింది. అది, ముడిని కోయదలచుకోలేదు, ముడిని విప్పడానికి కూర్చుంది. ఈ పని కోరిక యొక్క గ్రద్ధితనంతోగాని, అధైర్యంతోగాని చేయబడేదిగాదు. ప్రశాంతులై, సంయుక్తులై, సుశిక్షితులై దీనితో ప్రవృత్తులు కావాల్సి వుంటుంది. ఇప్పుడు, గెలవడానికి చేసే ప్రయత్నం, మన సమస్త అవస్థయాన్నాసి, మన బలాన్ని గుప్తంగా వుంచి శక్తివంతమయ్యింది. నెలయేరు ఉపయుక్తంలోబడి, ఎంతో వేగాన్నిపుడుగు పరుచుకొని, గంభీరకమైనట్లుగా, మన స్వతంత్రతా సౌలభ్యాలన్నిటిని తృణంచి, విజ్ఞాన బలాన్ని పొంది, ఉగ్రతను విడిచి, ఉదారతను పొందుతుంది.

ఇది, స్వయంగానే జరుగుతుంది. అధికారం కేవలం "స్వయాన్నే" తెలుసుకుంటుందిగాని, యితరుల నొప్పుకోవడానికి అంగీకరించదు. కాని "బుద్ధి" కేవలం మన స్వాతంత్ర్యాన్నే ఆధారంగా తీసుకొనమనిచేయలేదు. దానికి, యితరుల హృదయాల్లో ప్రవేశించి వెదకాల్సి వుంటుంది. ఇతరుల నదేంత అధికంగా అర్థం చేసుకోగలదో, అంతే అధికంగా తన పనిని నిర్వహించుకోగలదు. ఇతరులను అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేయబడినా, యితరుల హృదయద్వారా లోపలి దాచుకొని పోవుటలోనూ, స్వయంగా యితరుల నియమాలకు అనుగుణమై కావాల్సి వుంటుంది. ఈ విధంగా స్వతంత్రతా ప్రయత్నం, విజయం సంభవమానికి పోతుంది. స్వయంగా పరాధీనంలాలేకుండా వుండలేక పోతుంది.

ఇంత వరకు, కేవలం ప్రతియోగ రణక్షేత్రంలో మనం పరస్పర స్వతంత్రతా విజయం కొరకు చేసే ప్రయత్నాల్ని చూపబడింది. డార్విన్ ప్రకృతి నిర్వచనా తత్వము, యీ రణ ఘట్టంలోని యుద్ధతత్వమే. ఇక్కడ, ఎవరూ ఎవరికీ కాదు; అందరూ, అందరి కోరికల్ని వృద్ధి చేసుకోవాలనుకుంటారు.

కాని, తృప్తికిన్ మొదలగు విజ్ఞాన వేత్తలు చూపిస్తూవున్న దేమటంటే— పరస్పరులు అయిందడానికిచేసే ప్రయత్నాలూ—'స్వయాన్ని' విలబెట్టుకోడానికి చేసే ప్రయత్నాలు మాత్రమే ప్రాణి సమూహం యొక్క ఏక మాత్రోద్దేశ్యం కాదు. సహాయాల్ని ఏర్పరచుకోవడం— పరస్పర సహాయకాపేక్ష— యితరులను రక్షిత జాగ్రతంచేయాలనే కోరిక మొదలగునవి తక్కువ ప్రబలమైనవిగావు. వస్తురూపంగా సాహాయ్యం చేసుకోవాలనెడి కోరికయే ప్రాణుల కొన్నట్యానికి ప్రధాన లక్ష్యమయింది.

ఒక వైపు వ్యక్తిగత స్వాతంత్రతా స్ఫూర్తి, రెండవ వైపు సమూహంతోపాటు సాగుతూలత. యీ రెండు సీతులు కలిసే పనిచేస్తున్నాయి. అహంకారము, ప్రేమ, పరిక్షణ, ఆకర్షణ సృష్టిని సుదృఢం చేస్తున్నాయి.

స్వాతంత్ర్యానికి పరిపూర్ణ ప్రయోజనాన్ని చేకూర్చాలి. సంయోగంలోకూడా 'స్వయాన్ని' పూర్ణభావంలో అర్పించు చేయడంవల్లనే మనుష్యుడికి సార్థకత లభిస్తుంది. అర్పించి మనము పుష్టులమవుతాము. వరించి అనందాన్ని పొందుతాము ప్రపంచంలో యీ రెండు విపరీత పీతుల సంయోగము చూడబడుతూవుంది. పలితంగా, 'స్వయా'న్ని ఒక వేళ సంపూర్ణం చేసి, పరితన చేయ లేక పోతే, 'స్వయా'న్ని పూర్ణరూపంలో త్యాగం ఏ విధంగా చెయ్యగలం? ఎంతగా అహంకార మంటుందో, అంతగా దాన్ని విసర్జించడంవల్ల, అంతే కొన్నట్యాన్ని 'ప్రేమ' పొందుతుంది.

ఇప్పుడు, ఎవరినైతే 'నే' నువ్వానో, నేను అతిక్షుద్రుణ్ణి. ఈ సువిశాల ప్రపంచంలో 'నేను' కూడా స్వతంత్రుడినే నలుగైపుల ఎంత దేశమ్ము; ఎన్ని పదార్థాలు; ఎంతదారము; దానికి హద్దేలేదు కాని, నా "అహంకారా"న్ని యీ బ్రహ్మాండ విశ్వము చూర్ణము చెయ్యలేదు. నేనెంత వాణయినప్పటికీనీ స్వతంత్రుడినే. నా నే అహంకారమైతే అంతరిలో నన్ను క్షుద్రుణ్ణిచేసి అణగద్రొక్కి వుంచింది. ఆ అహంకారమే మేఘగవంతుడికైనా వేద్యంగా వుంటబడుతూ వుంది. దీన్నాతను ఎప్పుడు సమావం చేస్తాడో, అప్పుడే అనందానికి పరాకాష్ఠ కాగలదు. దీన్ని మేల్కొలిపి నప్పుడే సమస్త దుస్సహ దుఃఖానికి ఆవాసనిలయ కాగలదు. భగవంతుడి యీ నైవేద్యాన్ని నాశనంచేసి, ఎవరు పొరపడేస్తారు?

తన స్వాతంత్ర్యాన్ని భగవంతునిలో సంపూర్ణంగా సమర్పితం చేయడానికి పూర్వపరి అవస్థలో కొట్లాడాల్సి వస్తుంది. ఆ సమయంలోనే ఒక వైపు స్వార్థం. మరొకవైపు ప్రేమ, ఒకవైపు ప్రవృత్తి-మరొక వైపువిముక్తి వున్నాయి. ఆ హోలాయమానావస్థలో యీ ద్వంద్వంలోనే, ఏ సౌందర్యాన్ని ప్రస్ఫుటం చేస్తుందో దానినే "మంగళం" అంటారు. ఏవి, ఒక వైపు మన వ్యక్తిగత స్వాతంత్ర్యాన్నీ, రెండవవైపు యితరుల స్వాతంత్ర్యాన్నీ స్వీకరించి కూడ పరస్పర అహంకారాలతో అవస్థలాల్ని మేగించకో. ఏది, స్వాతంత్ర్యానికి ఒక సమగ్రమైన శాంతిని ప్రదానం చేస్తుందో అదే "మంగళ"మైనది. "శక్తి," స్వతంత్రతను సిద్ధిచేస్తుంది, "మంగళ." స్వతంత్రతను సౌందర్యపరం చేస్తుంది.

(మిగతా నేవ పేజీలో)

మూలం:
రవీంద్రనాథ ఠాకూర్
తెనుగు సేత
మల్లం సంజీవరెడ్డి

ముసురు వాన

—బొమ్మిరెడ్డి విజయలక్ష్మి

"తడవు తెరచిన కళ్ళనయింది. అంతే ఇంటరెస్టింగ్‌గా జరుగుచున్న ఇంగ్లీషు బి. ఎ. క్లాసు" ఎవరికీ పానకంలో పుడక అన్నట్లుగా లెక్చరరు తో బహు అందరికంటుకు ద్వారముపైపు తిరిగాయి. ఒకటి, రెండు, మూడు, నాలుగు నల్గురు విద్యార్థులు ద్వారములో విల్చొనియున్నారు లెక్చరరు చూపు తమపై ప్రసరించగానే నలుగురు "మే ఐ కమిన్ సర్" అన్నారు ఏక కంఠముతో. అరోజు విద్యార్థులంతా ఇంటరెస్టింగుగా పాఠము వినుటకు తన దోరనాచాతుర్యంగా భావించి మురిసి పోతున్న లెక్చరరికి ఆ నలుగు కారణం తెలిసిపోయింది. ఆనలుగురి విద్యార్థుల వర్ణనమంటూ. ఆలస్యముగా వచ్చినందుకు ఒకకారణమనా. క్లాసులోపలికి వచ్చినందో ఇంతసేపకు జరగనున్న క్లాసు ఇక జరుగదన్న రెండవ కారణముగా తలంచి వారిని లోపలికి నిరాకరింపదలచిన లెక్చరరికి ఆపై వారుచేసే అల్లరి, జాలాయి వనులు జ్ఞప్తికి వచ్చి జడసి, చేసేది లేక లోపల నిల్చు నూరుకుంటూపైకి మాత్రము యస్ కమిన్ అని గొణిగాడు.

లెక్చరర్ పరిమిషన్ ఇవ్వడమే ఆలస్యంగా తలంచినవారు వెంటనే టక్.టక్. టక్, టక్.....అంటూ ఒక విధమైన రిదంతో కూడిన బూట్ల చప్పుళ్ళు చేస్తూ, క్లాసులోని వారికి ఎస్ సి పి కవ్వాటను ఒక్కసారి జ్ఞప్తికి తెచ్చిస్తూ వారి స్థానములకు సాగిపోయారు.

వారు నలుగురు మూడు సంవత్సరములనుండి ఒకే రూంలో యుండి ఒకే కాలేజీలో చదువుచున్నారు. తలవని తలంపుగా కలసిన వాండ్ల స్నేహితము దాలహారంగా పెనవేసుకొని పోయినది. వారి మధ్యన ఎటువంటి భేదాభిప్రాయములకు చోటు లేదు. ఒక్కొక్క రంగములో ఒక్కొక్కరు అరితేరిన వారనియే దృఢంగా చెప్పవచ్చును. ఈ నలుగురిలో ఒక్కరు మాత్రము ధనవంతుల బిడ్డయై యుండి మిగతా ముగ్గురు మధ్య తరగతికి చెందిన వారు. వీరిమధ్య కులాల పట్టింపు గాని కీడ, గొప్ప అనెడి తారతమ్యములు గాని లేవు.

కాలేజీలో వీరు చేసే అల్లరిపనులకు అంతే ఉండదు. లెక్చరర్లుని అడలు పట్టింపుట, ఆడపిల్లలని టీజ్ చేయుట లాంటి చిలిపి పనులలో వారికి వారేసాటి. అయినప్పటికిని క్లాసులో తెలివిగల, చురుకైన విద్యార్థులు వీరే. వీరుచేసే అల్లరి అంతా వారి తెలివితేటల క్రింద మసుగు పట్టా యుంటుంది. అందుచే కాలేజీలో ఏ ఒక్క లెక్చరరే గాని, ఆడపిల్లనే గాని వారిలో ఏ ఒక్కరిపైన కూడా కంప్లయింట్స్ ఇవ్వడానికి జడుసుకుంటారు.

మూడవ సంవత్సరము వచ్చేవరకు వారిలో ఒకే ఒక అబ్బాయి మిగిలి పోయింది. అమ్మాయిలలో స్నేహము చేయబలేనని, వారిని ప్రేమించి వారిచే ప్రేమింపబడ వలెనని ప్రేమించిన వారిని వెళ్ళి చేసుకుంటే జీవితంలో సవ్యత పోయి ఏ పాట పొట్టాలు లేకుండా జీవితమొకసు నడిపింపవచ్చునని గట్టి నిశ్చయానికి వచ్చారు. ఈ బాంబ వారికొక తీరని దాహంలా పరిణమించింది.

పాపం వారు ఈ విషయములో మాత్రము వ్యక్తిగతంగా ఎవరంతకువారు ప్రేమ పాఠాలు ప్రారంభించారు. వారి తరగతిలో నలుబది మైదుగురు విద్యార్థులు అందులో పదిహేను మంది ఆడపిల్లలుండ మువ్వురి మంది అబ్బాయిలు. మువ్వురి మంది అబ్బాయిలకి నలుగురు నాయకత్వము వహించగా, పది హేను మంది ఆడ పిల్లలకు ఒకే ఒక అమ్మాయి నాయకురాలు అనేకు గల అందము చేతనో లేదా వాక్చాతుర్యము చేతనో, తెలివి తేటలో గల చురుకుదనము చేతనో, మిగతా అమ్మాయిలు అనే మాటను గిరి దాటరు. అనే పేరువసంత పదిమామూలు పూవుల మధ్య ఒక అందమైన ఎర్రగులాబీనుంచి పేరైన ఒక పువ్వు ఎంచుకొమ్ము అని అమ్మాయిని అడిగితే నూటిగా మామూలు పూవుల మధ్య నెలబడిన ఎర్రగులాబినే ఎంచుకున్నట్లు, ఎర్రగులాబిలా అందంగా ఉన్న వసంత వేపే క్లాసులోని మగవిద్యార్థుల చూపులన్నీ తిరుగుతుంటాయి.

నలుగురు నాయకులే అమ్మాయిని వాడిస్తున్నారో లేదో తెలియదు గాని మంచి అభిప్రాయముంటే కనీసము పేరే అమ్మాయిలయిన వారి మంచితనాన్ని తెలుసుకొని ప్రేమిస్తారనే నమ్మకములో అమె మంచి బుద్ధి సంతుల్లా ప్రవర్తించ దలంచారు.

ప్రతి బుధవారం రెండు జతల చెప్పుడుమాటలు ఎక్కువగా కుట్టించారు. నిటిలో ఉంటె కాలేజీ కెళ్ళేలోగా బట్టలు సరిగ్గా పోతయని, ప్రెషగా యుండలేమని హాస్టలులో అడ్మిషన్ తీసుకున్నారు. రెండు రోజుల కొకతూరి డ్రెస్సింగ్‌కు బట్టలు వేయుచున్నారు.

ప్రతిరోజూ ఉదయం 9-30 గంటలలోగా స్నానము. బాయ్‌లెట్. టకన్ అన్ని ముదించుకొని ఒకే ఒక సోట్ బుక్ పట్టుకొని కాలేజీకి బయలు దేరుతారు. క్లాసు రూంవద్దకు అందరూ కలసి వచ్చి తర్వాత ఒక్కొక్కరుగా రూంలోకి ప్రవేశిస్తారు.

ప్రవేశిస్తూనే మొదటి చూపులు వసంతపై పడగా తర్వాత తలక్రిందికి వాల్చుకొని తిన్నగా వారి వారి స్థానములలోకెళ్ళి కూర్చుంటారు. మునుపటిలా నలుగురు కలిసి ఒకేచోట కూర్చుంటే ఇతరవిద్యార్థుల మనస్తత్వాలు చక్కగా తెలియదని ఇప్పుడు వారు విడివిడిగానే కూర్చుంటున్నారు. క్లాసు అయిపోవడముతోనే అందరికన్న ముందే ఒక్కొక్కరు బయటికి వెడతారు. ఇప్పిరోజులు క్లాసు అంతా విద్యార్థుల తర్కనపు చేష్టలతో హడావిడిగా ఉండేది. లెక్చరర్లుకు సరిగా పాఠాలు చెప్ప నివ్వెడివారుకాదు. ఇప్పుడంతా దానికి విరుద్ధముగా జరుగుతోంది. దీని గూర్చార్థ మెవ్వరికీ అర్థముకాలేదు. ఇంత పొందర మార్పుకు కారణము ప్రతియొక్కరి మనస్సును కలవర పెట్టుచున్నది. ఇంతలేంత ప్రయత్నించిన వీరిమార్పుకు కారణము తెలుసుకోలేక పోయారు. కాలేజీలో వసంత ఎక్కువైనా తటస్థపడితే బాలు తలక్రిందికి వేసుకొని ఆమెను గమనించనట్లే గొడకట్ట క్రాకుచు. దాని నున్నము దుడ్డుకుంటూనడిచేవారు.

వసంతకు మూడు సంవత్సరాలనుండి కూడా వీరిపై ఎలాంటి సదభిప్రాయము కాని. దురభిప్రాయముకాని లేదు. ఆమె ఒకరిని గురించి ఆలోచించేది కాదు. ఆమె దృష్టిలో నలుబదిమైదు విద్యార్థులూ సమానము.

సమయాన్ని కల్పించుకొని ఆమెతో మాట్లాడవలెనని నోట్స్ అడుగుట ఆరంభించారు. కాని మెట్రిగా అన్నశబ్దేశ్యములో నోట్స్ అడిగిన వారికి లేనిసుంగా ఇచ్చేది వసంత. వీరు నల్గురు ఒకరికి తెలియకుండా మరి ఒకరు తెచ్చుకొనే వారు. ఎవరంతకు వాళ్ళే వసంత ఈ రోజు నాతో మాట్లాడింపునికాని. ఇట్లుండగా కాని స్వగతంగా సంతృప్తి పడే వాళ్ళు ఆ బుక్స్‌ని రాత్రి పడుకునే సమయములో తలగడల క్రింద పెట్టుకొని ఆనందాన్ని పొందేవారు. మొదట ఒకటి రెండు సార్లు తొందరలోనే తిరిగి యిచ్చి, తర్వాత తెచ్చుకొనుట ఆమెచే అడిగించుకొని అపై అమితానందముతో తిరిగి ఇచ్చేవారు.

వత్తిత్తివ్వు పోటీలలోపాల్గొనుచున్నారు వ్యాసరచన పోటీలలో పాల్గొనుచున్నారు. కాలేజీలో వీరిపేరే మారు మ్రోగుచున్నది క్లాసులో ఫస్టుమార్కు తెచ్చుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. త్రాబాలలో పార్టు తీసుకుంటున్నారు. ఆటల పోటీలలో పాల్గొనుచున్నారు. కాలేజీలో వీరి పేరు ఇప్పుడు వంతకే కాదు వేరే ఎంపో అమ్మాయిలకు, అబ్బాయిలకు సదభిప్రాయ మెర్పడ్డది. ఎంపరితోనో మాట్లాడుచున్నారు చాల మంది అమ్మాయిలలో పరిచయం పెర్పడింది. వారితో కలిసి నూతన కార్యములను ఎంతో ఉత్సాహముతో చేయుచున్నారు. ఈసంవత్సరంగా వసంత చాల సన్నిహితమై పోయింది వీరికి వసంత స్నేహితురాండ్రు) ఆమెను మించి నన్ని హితము కావాలని పోటీలు పడుచున్నారు. ఇప్పుడు ఆ నలుగురికి వచ్చి పడ్డది, ఒకే ఒక పెద్ద చిక్కు. ఎవరితో మాట్లాడాలి? ఎవరితో మాట్లాడకూడదు అనేదే అది. అయినా ఒకరికి తెలియకుండా మరియొకరు రోజూ నూతనాధ్యాయాలతో నూతన వసంతాలతో తిరుగుచున్నారు. వారి మనసులోని భావాలను ఒకరితో మరియొకరు పంచుకోవటానికి సమయమే చిక్కుటలేదు వారికి.

ఆరోజు ముసురువాన పడుచున్నది. శీతకాలము ప్రారంభమవుతోంది. కాబట్టి ఈదరగాలి బాగా పెట్టుచున్నది. అందరికీ మంగా వేడి వేడుసేగ కావాలి తుంటి అనుభవిస్తున్నారు. అముడీరు అవుతుపుడే పడిచేబట్టలేదు. నల్గురు ఇక కాలేజీకి పోకూడదని నిశ్చయించుకున్నారు. రూములోనే ఉండి పోయారు. కాలేజీ ఎగ్గొట్టి ఉండడమే ఉండగలిగారుగాని సమయము భారమై బహుకష్టముగా తోచింది వారికి చేసేది లేక "టాక్ ఫర్ టుడే" అన్నట్లుగా ప్రేమ విషయాలు చర్చించుకోవడము మొదలు పెట్టారు. గాలిదాగా వీచుట చేత తలుపునుండి గాలి దుయ్యిమని వీచుచున్నది.

"ఎనర్ జిక్ క్లాప్ టి డోర్" అని సుమన్ చెప్పినంతనే ఆనంద తలుపు మూసివేసి యదార్థాసనములో కూర్చున్నారు

ఇంతలో మోహన్ మనము చాలాలోజు లైనది తీరికగా మాటలాడుకొనక కాబట్టి మనమంతా ఇవ్వాళ మువ్వురుగా మన మెవరిని ప్రేమించామో, ఎవరిచే ప్రేమింపబడ్డామో, వారి రూపురేఖ, స్వాభావిక, సహజ గుణ విశేషాలను నిర్మొహమాటంతా చెప్పుకొనుచుందాము" అని అన్నాడు. దాని కందరు సరే అన్నట్లు తలలు ఊపారు. మొట్ట మొదటిసారి "ప్రైవేట్"కి ఇచ్చారు. మగాడు మగువు ఏకగ్రీవంగా చేసేటిలేక ప్రైవేట్ గొంతు సరిచేసుకొని అందమైన ఆడపిల్లలకన్న బాగా ఎదివే అమ్మాయిలంటే నాకెంతో అభిమానము. నేను ప్రేమించే అమ్మాయి బాగా తెలివికలఅమ్మాయిలా. కష్టపడిచదువుతుంది. అమె అందంఅందంగా పెద్దగా నన్నేమి ఆకర్షించలేదు కాని అమె తెలివి తేటలు నే ఎక్కువగా నన్ను ఆకర్షించినది. భగవంతుని దయవలన మేము పెళ్ళి వివాహము జరిగితే మేము పెళ్ళ మువులు అయినప్పుడు ఒక నూతన పద్ధతిని కనుగొనదామన్నదే నా ఆశయము. అమె నన్ను పరేక ప్రతిని ఇంకెవరికీ ధీమ.

(మిగతా నేవ పేజీలో)

సి. ఐ. ఎ. దుష్ట పథకాలు

ప్రపంచదేశంలోను, విదేశాలలోనూ అమెరికా గూఢచారి సంస్థ సి. ఐ. ఎ. కార్యకలాపాలను గురించి సెనేటరు ఫ్రాంక్ చర్చ్ ఆధ్వర్యం క్రింద సెలెక్టు కమిటీ పర్యటన జరిపిన అమెరికా సెనేట్ కమిటీ చిట్టచివరకు తన 346 పేజీల నివేదికను బహిరంగం చేసింది. "జాతీయ భద్రతా ప్రయోజనాల"ద్వారా రిపోర్టును బహిరంగం కాకుండా తొక్కివేయాలని అమెరికా అధ్యక్షుడు చేసిన ప్రయత్నాలు సఫలం కాలేదు.

ఓ వైపున పరిశోధనలు సాగుతూండగానే సి. ఐ. ఎ. దుష్ట సదకాలనుగురించి ప్రత్యేకించి ప్రముఖ విదేశీ నాయకులను హత్య చేయడంలో దాని ప్రత్యక్షప్రాత్రను గురించి ఎన్నో సంచలనాత్మకమైన సంగతులను అమెరికా పత్రికలు బయట పెట్టాయి. అయితే సి. ఐ. ఏ. ఉపయోగించే దాన్ని పరిధులలో యీ హత్యలు విదేశీ నాయకులను "పరిశీలించుకోవడం" "తొలగించడం" మాత్రమే.

సెనేట్ విచారణ కమిటీ ఇటీవలి నివేదిక, పత్రికలు బయటపెట్టిన విషయాలను ధృవపరచడం మాత్రమేకాక విదేశీ నాయకుల హత్యలకు సంబంధించిన ఎన్నో బయటకరాని విషయాలను బయటపెట్టింది సి. ఐ. ఎ. హత్యా పథకాలలో యీ క్రింది విదేశీ నాయకులు వున్నారు.

—క్యూబా ప్రధాని ఫిడెల్ కాస్ట్రో.
—చిలీ అధ్యక్షుడు సాల్వడార్ అల్లెండి
—కాంగో ప్రధాని పాట్రిస్ లుమంబా
—దక్షిణ వియత్నాం అధ్యక్షుడు ఎన్గో డిన్ డియం.
—డొమినికన్ రిపబ్లిక్ అధ్యక్షుడు రఫెల్ ట్రుజిల్లో.

నేను పేర్కొన్న వారిలో ఒక్క ఫిడెల్ కాస్ట్రో తప్ప మిగతా వారంతా హంతకుల చేతిలో దుర్మరణం పాలైన విషయం యావత్ ప్రపంచానికి తెలిసిందే. కాస్ట్రోపై జరిగిన హత్యా ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి.

సి. ఐ. ఎ. హత్య చేయదలచుకొనిన వారిలో హైతి అధ్యక్షుడు, దుర్మేయర్, ఇండోనేషియా అధ్యక్షుడు సుకర్నో కూడా వున్నట్టు రిపోర్టు తెలియ జేసింది.

కాస్ట్రోను "పరిశీలించుకోవేందుకు" "సి. ఐ. ఎ" రూపొందించిన అనేక పథకాలను కూడా యీరిపోర్టు బయటపెట్టింది

—పైపిలో కాల్చి చంపడం.
—విషం పెట్టిన చుట్టలను బహూకరించడం.
—అయన డైనింగ్ రూంలో తీవ్రనర్మత్యాధిని కలిగించే పదార్థాలనుంచడం

వీటిలో మునిగినపుడుత్యాన్ని పీల్చడంకు వినియోగించే పరికరంలో క్షయ రోగ క్రిములు నింపడం.

—విషపూరితమైన సన్నని సూదిని బ్రాసీరియపు తువ్వలో దిగబడేటట్టుగా అమర్చిన పాలి పాయింట్ పెన్‌ను అయన కివ్వడం.
—హానులుగా అయన నమద్రి కోరికల్ని వృద్ధి చేసుకోవాలనుకుంటారు.

కాని, తృప్తికిన్ మొదలగు విజ్ఞాన వేత్తలు చూపిస్తూవున్న దేమటంటే— పరస్పరులు అయిందడానికిచేసే ప్రయత్నాలూ—'స్వయాన్ని' విలబెట్టుకోడానికి చేసే ప్రయత్నాలు మాత్రమే ప్రాణి సమూహం యొక్క ఏక మాత్రోద్దేశ్యం కాదు. సహాయాల్ని ఏర్పరచుకోవడం— పరస్పర సహాయకాపేక్ష— యితరులను రక్షిత జాగ్రతంచేయాలనే కోరిక మొదలగునవి తక్కువ ప్రబలమైనవిగావు. వస్తురూపంగా సాహాయ్యం చేసుకోవాలనెడి కోరికయే ప్రాణుల కొన్నట్యానికి ప్రధాన లక్ష్యమయింది.

ఒక వైపు వ్యక్తిగత స్వాతంత్రతా స్ఫూర్తి, రెండవ వైపు సమూహంతోపాటు సాగుతూలత. యీ రెండు సీతులు కలిసే పనిచేస్తున్నాయి. అహంకారము, ప్రేమ, పరిక్షణ, ఆకర్షణ సృష్టిని సుదృఢం చేస్తున్నాయి.

స్వాతంత్ర్యానికి పరిపూర్ణ ప్రయోజనాన్ని చేకూర్చాలి. సంయోగంలోకూడా 'స్వయాన్ని' పూర్ణభావంలో అర్పించు చేయడంవల్లనే మనుష్యుడికి సార్థకత లభిస్తుంది. అర్పించి మనము పుష్టులమవుతాము. వరించి అనందాన్ని పొందుతాము ప్రపంచంలో యీ రెండు విపరీత పీతుల సంయోగము చూడబడుతూవుంది. పలితంగా, 'స్వయా'న్ని ఒక వేళ సంపూర్ణం చేసి, పరితన చేయ లేక పోతే, 'స్వయా'న్ని పూర్ణరూపంలో త్యాగం ఏ విధంగా చెయ్యగలం? ఎంతగా అహంకార మంటుందో, అంతగా దాన్ని విసర్జించడంవల్ల, అంతే కొన్నట్యాన్ని 'ప్రేమ' పొందుతుంది.

ఇప్పుడు, ఎవరినైతే 'నే' నువ్వానో, నేను అతిక్షుద్రుణ్ణి. ఈ సువిశాల ప్రపంచంలో 'నేను' కూడా స్వతంత్రుడినే నలుగైపుల ఎంత దేశమ్ము; ఎన్ని పదార్థాలు; ఎంతదారము; దానికి హద్దేలేదు కాని, నా "అహంకారా"న్ని యీ బ్రహ్మాండ విశ్వము చూర్ణము చెయ్యలేదు. నేనెంత వాణయినప్పటికీనీ స్వతంత్రుడినే. నా నే అహంకారమైతే అంతరిలో నన్ను క్షుద్రుణ్ణిచేసి అణగద్రొక్కి వుంచింది. ఆ అహంకారమే మేఘగవంతుడికైనా వేద్యంగా వుంటబడుతూ వుంది. దీన్నాతను ఎప్పుడు సమావం చేస్తాడో, అప్పుడే అనందానికి పరాకాష్ఠ కాగలదు. దీన్ని మేల్కొలిపి నప్పుడే సమస్త దుస్సహ దుఃఖానికి ఆవాసనిలయ కాగలదు. భగవంతుడి యీ నైవేద్యాన్ని నాశనంచేసి, ఎవరు పొరపడేస్తారు?

తన స్వాతంత్ర్యాన్ని భగవంతునిలో సంపూర్ణంగా సమర్పితం చేయడానికి పూర్వపరి అవస్థలో కొట్లాడాల్సి వస్తుంది. ఆ సమయంలోనే ఒక వైపు స్వార్థం. మరొకవైపు ప్రేమ, ఒకవైపు ప్రవృత్తి-మరొక వైపువిముక్తి వున్నాయి. ఆ హోలాయమానావస్థలో యీ ద్వంద్వంలోనే, ఏ సౌందర్యాన్ని ప్రస్ఫుటం చేస్తుందో దానినే "మంగళం" అంటారు. ఏవి, ఒక వైపు మన వ్యక్తిగత స్వాతంత్ర్యాన్నీ, రెండవవైపు యితరుల స్వాతంత్ర్యాన్నీ స్వీకరించి కూడ పరస్పర అహంకారాలతో అవస్థలాల్ని మేగించకో. ఏది, స్వాతంత్ర్యానికి ఒక సమగ్రమైన శాంతిని ప్రదానం చేస్తుందో అదే "మంగళ"మైనది. "శక్తి," స్వతంత్రతను సిద్ధిచేస్తుంది, "మంగళ." స్వతంత్రతను సౌందర్యపరం చేస్తుంది.

(మిగతా నేవ పేజీలో)

మహిళాభ్యుదయ సంవత్సరోత్సవాలు

భారతదేశంలో అంతర్జాతీయ మహిళాభ్యుదయ సంవత్సరోత్సవాలు వసంతపంచమినాడు రాష్ట్రపతి ఉపన్యాసం దినలో ప్రారంభమయ్యాయి. ఫిబ్రవరి 16వ తేదీని దేశవ్యాప్తంగా జాతీయ మహిళా దినోత్సవంగా పాటించాలని ప్రధానమంత్రి నిర్ణయించారు. వసంత ఋతు ఆగమనం జరిగిన శుభదినం అది. ఢిల్లీలో ఆరోజున తల్కటోరా గార్డెన్‌లో మహిళలు బ్రహ్మాండమైన ఊరేగింపు నిర్వహించారు. ఢిల్లీ చుట్టుప్రక్కల ఉన్న గ్రామాలలోనుంచి పెద్ద సంఖ్యలో స్త్రీ, పురుషులు ఆ ఊరేగింపులో పాల్గొన్నారు.

దేశంలో మహిళల హోదాను సంబంధించిన విషయాలను పరిశీలించి నివేదిక సమర్పించడానికిగాను భారత ప్రభుత్వం 1971లో ఒక సంఘాన్ని నియమించింది. అంతర్జాతీయ మహిళాభ్యుదయ సంవత్సరం జరుపుకోవాలని అధ్యక్షురాలు సమితి తీర్మానించడానికి ముందుగానే ఈ సంఘం ఏర్పాటు అవడం గమనార్హం. అంటే అంతర్జాతీయ మహిళాభ్యుదయ సంవత్సరానికి సంబంధించిన మొట్టమొదటి తీర్మానం భారతదేశం 1971 లోనే తీసుకొన్నదన్న మాట.

మహిళల హోదాకు సంబంధించి భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంఘంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖ మహిళలకు సభ్యత్వం ఇచ్చారు. మహిళల హోదాకు సంబంధించి వీరు జరిపిన పరిశీలన, వీరుచేసిన సిఫార్సులు రాబోవు సంవత్సరాలలో మహిళాభ్యుదయానికి అనుసరించవలసిన విధానం

పద్మా రామచంద్రన్

రూపొందించడంలో ప్రభుత్వానికి ఎంతగానో తోడ్పడగలవు.

అంతర్

ముసురు వాన

(శివ పేజీతరువాయి)

ఇది నా నమ్మకము అని వీళ్లు వదులుతున్నప్పటికీ ఎంతో గర్వంగా చెప్పాడు.

తరువాత ధనవంతుల బిడ్డ అయిన మోహన్ ఉత్సాహంతో ఇలా చెప్పసాగాడు "నా కెన్నాళ్ళనుంచో క్రీడాకారిణిని పెళ్ళి చేసుకోవాలని ఉన్నది. నాకు ధనవంతుల అమ్మాయిని పెళ్ళి చేసుకోవడము ఇష్టము లేదు. నేను ప్రేమించే అమ్మాయి పెద్ద ధనవంతురాలుగా కనబడదు. ఛాలా నిరాడంబరంగా యుంటుంది. అపుడపుడు స్పోర్ట్స్‌లో కూడా పాల్గొంటుంది. మనిషి కొన్న దృఢంగా యున్నప్పటికీ మాటలలో నాజూకు తనం. నడకలో రాజహంస ఒయ్యారము ఒలుకుచుంటాయి. నీకానికి చెప్పాలంటే ఎవరైనా ఆమెను చూసినచో వానిలో ఆమెను తన అర్ధాంగిగా చేసుకుంటే బాగుంటుందన్న ఆశ జనిస్తుంది.

అంతలో ఆనందే ఉద్రేకితుడై "మీత్రా లారా మీరంతా నా పెళ్ళి ఏర్పాటు జరిగినా వస్తారనియే ఆశించుచున్నాను. నేను ప్రేమించిన అమ్మాయి కొంత ఇన్‌ఫర్‌మేషన్‌ను బట్టి నిర్నందేహంగా ధనవంతుల బిడ్డ అనియే చెప్పవచ్చును ఆమెలా ధనవంతులైన ఆడపిల్లలు కాలేజీలో యందరో యున్నారు. కాని ఆమెలో ఉన్న కళ ఎవరిలో కనిపించలేదు. ఎవరైనా ప్రేమిస్తే ఆరకమైన అమ్మాయిలనే ప్రేమించాలని నా అభిప్రాయము. నలభై కూడ. వీరికి ఇంత అందమైన భార్య లభిస్తోందని మీరెవ్వరూ అసూయపడకూడదని నామనని ఆమెను నేను భార్యగా పొంది రాజకీయాలలో ప్రవేశమిప్పిస్తాను. ఆపై నేను ఆమె మనదేశమునకు కొంతసేవచేస్తాము. మేము మరణించేలోగా ప్రజల్లో కొందరినైనా దేశభక్తులుగా మార్చుదామనే గట్టి నమ్మకము నిశ్వాసము. నాకున్నది." అని ఏకధాటిగా చెప్పుకుపోయాడు.

ఆటుపిమ్మట చివరివాడైన సుకుమార్ తన సుకుమార కంఠంతో "నేను ఎవరినైతే ప్రేమించానో. ఎవరినైతే నా జీవిత భాగస్వామినిగా చేయతలంచుకొన్నానో. ఆమె కళ్ళు, ఒళ్ళు అంతా ఏకమై రాయివంటి నా హృదయాన్ని ఆమె హృదయ ప్రేమ కిరణాలు పెలయేటి గలగల ధ్వనులతో కరగించి, ప్రేమాంకురాలను తొడిగి ప్రేమ సముద్రములో ఓలలాడించుచున్నది తండ్రునివలె. ప్రకాశిస్తున్న ముఖము. సంపెంగలా తీర్చిదిద్దిన ముక్కు. దానికి ఇరుప్రక్కల మీనములలాంటి నేత్రములు అబ్బ ఆ నేత్రములలోని కాంతియే నా కళ్ళను మిరుమిట్లు కొల్పుచు కాళ్ళకు బంధము వేయుచున్నది. అర్ధవికసిత పుష్పమువలె కనబడుచున్న ఆమె అధరాలు. విరబూసిన పూలోడులవలె కనబడుచున్న ఆమె చెంపలు. విదియనాటి చంద్రరేఖవలె వంకర తిరిగిన ఆమె గడ్డము అర్ధ చంద్రాకారములో మన్న ఆమె ఫాలభాగము. ఎత్తైన వక్షస్థలము. పిడికిట బిగియునటువంటి నడుము. కొండలమంటి, మైదానములమంటి ప్రవహించుచు సముద్రములో కలువలిపోవు నదివలె వాలైన ఆమె జడ. దిబ్బ పండులాంటి శరీరచ్ఛాయ. ఆమె వేయు ప్రతి అడుగు గజల సవ్వడితో నాట్యము చేయు నరకి వలె నున్న ఇహ. ఎలిలోకములో కాకుండ మధ్యన తన్మయి.....

అని ఈక దంపుడుగా వర్ణించేస్తున్న అతని వర్ణనలకు విసిగి పేసారి "ఆపరా బాబు" అని గట్టిగా అరచాడు. నీ కవిత్వము. నీ వర్ణన బాగునేయుంది కాని. ఎవరా దురదృష్టవంతురాలు అన్నట్టుగా. సుకుమార్ ముఖంలోనికి చూచాడు.

ఈ విధముగా నల్గురి వర్ణనలు ఒట్టి చూస్తే ఒక అమ్మాయి వర్ణనలో ఇంకొక అమ్మాయికి భేదాలేదు. వారు నల్గురు ప్రేమించేది వేరు వేరు అమ్మాయిలే అనుకుని తృప్తిపడిపోయాడు. ముగ్గురు.

కాని సుకుమార్ నోటినుండి "వసంత" అన్నపేరు వినగానే ముగ్గురు ఒకేసారి పాక్ తిన్నారు. సంతోషపుటుయ్యలలో ఊగుచున్న వారి ఊయల పుటుక్కున తెగిపోయింది. వారి కలలు తుపానులోకలసిపోయాయి. నక్కనెక్కనుల్ ముగ్గురి ముఖాలు కళాహీనమయ్యాయి. అర్థంకాని సుకుమార్. వారి ముఖాలనుచూసి నాదారగా "ఎమిట్రా. ఏమయ్యింది" అని అడిగాడు.

"మేము ఆ అమ్మాయినే ప్రేమించాము" అని నిజుత్సాహముతో కూడుకున్న ఆవాజు ముగ్గురినుండి వేరువరంగా వచ్చింది.

"మాకూ అదే" అన్నారు. మిగతా ముగ్గురు. మొత్తానికి వసంత కాలేజీలో పేరీసలుగురితో మాట్లాడినప్పటికిని సుకుమార్ అంటే ఎంతో అభిమానము. అందుకే వారి ముగ్గురికన్న సుకుమార్‌తో స్నేహంగా ఉండుటకు ప్రయత్నిస్తుంది. కొన్ని సార్లు స్వగత విషయాలు కూడా అతనితో చెబుతుంది. ఒక విధంగా వారు సన్నిహితముగా యుంటారు.

నలుగు స్నేహితులు ఒక నిశ్చయానికి వచ్చారు. వారి స్నేహము చెడిపోకూడదంటే వారిలో వారు కాంప్రమైజ్ అయ్యి ఏ ఒక్కరైనా వసంతను పెళ్ళి చేసుకోవాలి. అందుకై దానికెవరు సమర్థులో తేల్చుకోవాలి. ఎవరి సమర్థతను వారు సన్నవించుకోవాలి. వసంత వారిని ఏమి చూసి ప్రేమిస్తుందనేదికూడా చెప్పుకోవాలి అనే నిశ్చయానికి వచ్చారు.

ప్రవీణ్ తన ప్రావీణ్యమును ఇలా చెప్పబడుగాడు. "నేను అందరిళ్ళలో ఒక్కణ్ణి అని చెప్పవచ్చును. క్లాసు యెప్పుడు ఫస్టు హెడ్డుకు మనవే. బి. ఎ. లో కూడా ఫస్టుక్లాసు వస్తుందని ఇపుడందరికి తెలిసినదే. వసంతకుకూడ తెలుసు ఈవిషయము. బి.ఎలో ఫస్టుక్లాసు వచ్చిందంటే యారు. ఎలో కూడ తప్పకుండ ఫస్టుక్లాసు వస్తుంది. యూనివర్సిటీ నుండి పారిస్ వెళ్ళగలను. అక్కడ నేను స్కాలర్షిపుని అయ్యి ఇండియాకు తిరిగివస్తే పెద్దఉద్యోగమొస్తుంది. అపుడు నేను సుఖంగా ఉంటాను.

మోహన్ ఉల్లాసంగా "నేను ఫస్టుక్లాసు సెకండ్‌క్లాసు విద్యార్థిని కాను. నేనుపాస్ అయితే చాలు. అయినప్పటికిని నేనుప్రతి ఆటఆడతాను. సార్టెస్ట్‌మన్‌ని అనిచెప్పుకుతుగర్వించుచున్నాను. జెర్సనాలిటీలో కాలేజీలో నేను ఒక్కణ్ణే "మిస్టర్ కాలేజ్" టైటిల్‌కూడ నాకే దొరిందే నేను మానాన్న కొక్కడినే. మానాన్న నాకొరకెంతో సంపాదించిపెట్టాడు. ఇకపోతే వసంతకు నేనంటే ఇష్టమే. రోజు ఉదయము వై.ఎం.సి.ఎ. బిగ్గరవారిదారి కోచింగ్‌కూడ నేనే ఇస్తున్నాను" అన్నాడు.

"నాది కండలు తిరిగిన శరీరము కాకపోయినా ఆరోగ్యమైన శరీరమే అని చెప్పులలో సందేహములేదు. నేను ఉపన్యాసము లిచ్చుటలో అరితేరినవాడిని. మన కాలేజీలోనేకాక రవీంద్ర భారతిలో షియమింపబడిన పోటీలలో ప్రథమబహుమతివచ్చింది. నేను పెద్ద ఉపన్యాసకుడినని వసంత అభిప్రాయముకూడ. నా ఉపన్యాసములచే నేను యెందరో ప్రజల హృదయాలను ఆకర్షిస్తాను. కొన్నాళ్ళకు రాజకీయ రాయకుసగా బలమణి అవుతాను" అని ఆనంద్ ముగించాడు.

ఆనంద్ ముగించిన తరువాత సుకుమార్ "వ్యాసరచనలో నాకే ఎవ్వరు ప్రథమ బహుమతి. మనుముందు గొప్ప రచయితను కాగలననే ధైర్యమున్నది. రచయితగా నేను నా భావములను సరిపక్వమైన భాషలో ఇమిడ్చి, సమాజములోని కుళ్ళును రూపుమాపుతానని నా దృఢ నమ్మకము. అన్నట్టు నాకొక కథ జ్ఞాపకము వచ్చింది. ఇంగ్లాండ్‌లో ఒక గొప్ప రచయిత నవలను వ్రాస్తూ ఒక పాత్రను చావు బ్రతుకుల మధ్యన పెట్టాడు. అది ఒక వారపత్రికలో సీరియల్‌గా ప్రచురింపబడుతోంది. తరువాతి సీరియల్ వచ్చే వరకే ప్రజల్లో పెద్ద అల్లకల్లోలము బయలుదేరింది. ఆ పాత్ర చస్తుందా బ్రతుకుతుందా అన్నదే వారి సమస్య. ఓడలో ఆరోజున పత్రిక వస్తుందని తెలిసి పదివేలమంది జనం రేవువద్ద ఆగుకూడారు. ఓడ రేవుకు చేరకముందే "చచ్చిందా బ్రతికిందా" అని అరవసాగారు చూసారా రచయిత అంటే ఎంతగొప్పో" అని ముగించాడు.

ఇందులో నలుగురికి గల అర్హతలలో ఎవరికి ఏవీ తీసిపోవనివి. మరి ఈసమస్య ఎలా పరిష్కరింపబడాలి. ఇంతలో సుకుమార్ ఒక ఉపాయమును సూచించాడు. అది యేమన నల్గురి పేర్లువ్రాసి నాలుగు చిట్టీలు వేయాలి. తరువరి అందుండి ఒక చీటీ ఎత్తాలి. ఆ చీటీలో ఎవరి పేరు వ్రాయబడి ఉంటుందో అతనే వసంతను పెళ్ళిచేసుకొనుటకు అర్హుడని. సుకుమార్ చీటీలు తయారు చేశాడు. అందరు చూస్తు వుండగావాటిని క్రింద వేశాడు అందుండి ఒక చీటి ఎత్తాడు. అందులో సుకుమార్ అని యుంది.

"నీవే. వ్రాసి నీవే ఎత్తితే "మేము ఒప్పము" అనిఅన్నారు మిగతా ముగ్గురు. సరే అని మళ్ళీ వేసాడు. ఈసారి ఆనంద్ తీసాడు. తిరిగి సుకుమార్ పేరే వచ్చింది. ఈ పట్టుకూడ వారి మనస్సులు ఒప్పుకోలేదు. మూడవసారి రప్పకుండ ముడి పడుతుంది అని మూడవసారి వేశారు. ఇప్పుడు కూడా సుకుమార్ పేరు రావడముచేత వసంత సుకుమార్ కే నిశ్చయమయి పోయింది వారి నల్గురి మధ్యలో.

అంతటి శుభ సమయములో సుకుమార్ అప్పుడుండ పార్టీ ఇవ్వవలెనని అంతా పట్టుపట్టారు. వాని వెలిసింది సుకుమార్ తన తెలివికి తానేమెచ్చుకున్నాడు. నాలుగు చీటీలలో తన పేరే వ్రాసుకున్నాడు. అది మిగతా ముగ్గురిలో ఏ ఒక్కరు గుర్తు పట్టలేదు పెద్దనలు అనుకున్నాడు. పార్టీ ఇవ్వడానికి సంసిద్ధు డయ్యాడు.

హోటలికు వెళ్ళినాడు. ఆర్డరీ ఇచ్చిన పమ్మట సుకుమార్ వెళ్ళి పోనులో వసంతతో మాట్లాడినాడు. వాండ్లు రోజు మాట్లాడుతున్న విషయాలన్ని చెప్పినాడు. ఆమె నవ్వాపుకోలేక పోయింది. సుకుమార్‌తో మాట్లాడాలి అంటే ఆమెకు సంతోషమే. ఆమె పెళ్ళికి అంగీకారము సూచించేలా మాట్లాడింది. ఫోన్ పెట్టేసి సుకుమార్ వచ్చి తిరిగియథాస్థానాన్ని ఆక్రమించాడు. పోనులో వసంత మాట్లాడిన సంగతులన్ని స్నేహితులకు చెప్పివేశాడు. కడుపునిండా లోంచేశారు అందరూకలసి.

పార్టీ ముగిసిన పిమ్మట యామ్‌కినాగానే సుకుమార్ పేరు ఒక కవరు పడి ఉంది. సుకుమార్ గబగబ విప్పి అందులోని లేఖను చదవసాగాడు.

ప్రియమైన సుకుమార్.

ఇన్నాళ్ళకు నా వివాహము నిశ్చయమైనది. నీవు తప్పకుండ వచ్చి మమ్మల్ని ఆశీర్వదించాలనే ఆశతో ఈలేఖను వ్రాస్తున్నాను. పదువు ఎవరోకాదు మీక్లాసుమేట్ వసంత.

ఇట్లు
నీ ప్రియమైన
విశ్వం.

చేతిలోని కవరు క్రింద పడిపోయింది. దాన్ని మిగతా ముగ్గురుకూడా చూశారు. ఒకరి ముఖాలొకరు విచిత్రంగా చూసుకున్నారు. వారి జ్ఞాపకాలలో వసంత మాసి పోయి పార్టీ జ్ఞాపక ముండిపోయినది.

సి.ఐ.ఎ. దుష్టపథకాలు

(శివ పేజీతరువాయి)

వ్రాసిన మర్నెట్టి సి. ఐ. ఎ. లోనే చాలా కాలంపాటు ఉన్నత పదవిని నిర్వహించిన వారు. కాబట్టి అతని నిజాయితీని శంకించాల్సిన అవసరం లేదు. అంతేకాక అమెరికా ఉపాధ్యక్షుడు రాక్ ఫెల్లర్ అంతటి వాడే "వైట్ హౌస్ ఆదేశం లేనిదే సి. ఐ. ఎ. యే బృహత్కార్యాన్ని చేపట్టదు" అని ప్రకటించారు. అన్నింటి కంటే అమెరికా విదేశాంగ మంత్రి. జాతీయ భద్రతా వ్యవహారాలలో అధ్యక్షుని సహాయకుడూ అయిన కిసింజర్ కూడా "మా విదేశాంగవిధానానికి సి.ఐ.ఎ ఎంతో అవసరం"అని పేర్కొన్నారు. మరి ముంజేతి కంకణానికి వేరే అద్దం అవసరం లేదు కదా.

సి. ఐ. ఎ. జరిపిన హత్యాకాండలన్నీ ఒక్క మూడవ ప్రపంచ దేశాలకు సంబంధించి మాత్రమే ఉన్నాయన్న సెనేట్ కమిటి నిర్ణయిక ఎంతో అందోళన కలిగించకమానదు.

మనదేశం ఈ విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని ఈ విషయం హెచ్చరిస్తుంది. చిలీలో జరిగినటువంటి పాతుక. మనదేశంలో కూడా జరుగవచ్చని మన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ సంవత్సరం క్రిందటే హెచ్చరిక చేయడం ఈ సందర్భంలో గుర్తుంచుకోవడం అవసరం. అలాంటి ప్రమాదాన్ని నివారించడం కోసమే ప్రధాని అత్యవసర చర్యలు తీసుకొన్నారు. నిషేధింపబడిన ఆర్. యస్. యస్. కార్యాలయభవనాలలో ఇటీవలిమాసాలలో అమెరికా గుర్తులుండే మారణాయుధాలు పట్టుబడిలం కేంద్ర రైల్వేమంత్రి యల్. ఎన్ మిశ్రా హత్యలోనూ. సుప్రీమ్‌కోర్టు ప్రధానన్యాయమూర్తి ఎ. ఎన్ రేపై హత్యాప్రయత్నం లోనూ. భారతదేశలోని ప్రముఖనాయకులందరిని హత్య చేసేందుకు పేనుకున్న కుట్రలలోనూ, సి. ఐ. ఎ తో అతి నన్నిహిత సంబంధాలుగల ఆనంద మార్గ్‌కు ముఖ్యపాత్ర కలదనే విషయం బయట పడడం - ఇవన్నీ భారతదేశానికి కూడా సి. ఐ. ఎ. ప్రమాదం లేకపోలేదనే అనుమానాలను ధృవపరుస్తున్నాయి. అంతే కాదు అమెరికా గూఢచారి సంస్థ సి.ఐ.ఎ ఆశీస్సులతో మనపొరుగునఉన్న బంగ్లాదేశ్‌లో జరుగుతున్న సంఘటనలను, ముజీబుర్‌ను. అతని కుటుంబాన్ని పొట్టన బెట్టుకున్న హంతకులు అశ్రయానికై అమెరికానే అర్థించి వుండడం మొదలైన విషయాలను పరిశీలిస్తే భారతదేశానికి ఈ ప్రమాదం తొలగిందని నిశ్చర్యగా చెప్పేందుకు వీలులేదు. అందువల్లనే బయటి శక్తుల నుండి కలుగనున్న ప్రమాదం గురించి మన ప్రధాని పలుమార్లు ప్రజలను హెచ్చరిస్తూంటారు. మరింత అప్రమత్తులై ఉండడం అవసర.

మహిళాభ్యుదయ సంవత్సరోత్సవాలు

(శివ పేజీ తరువాయి)

కార్యక్రమాలు చేపట్టాలి. మరికొన్ని విశ్వవిద్యాలయాలు ఇందుకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నాయి.

జాతీయవిశ్వవిద్యాలయాలలో మహిళల పాత్ర గురించి వివరించే డాక్యుమెంటరీ చలన చిత్రాలను రాష్ట్ర, స్థానికసంస్థల రోడ్డాటలో ప్రదర్శించడం జరుగుతున్నది. ఈ విషయానికి సంబంధించిన అయిదు డాక్యుమెంటరీ చిత్రాలు ఈ సంవత్సరం విడుదల కావలసిఉన్నవి. కేంద్రప్రభుత్వ ప్రచార విభాగాలకు చెందిన ఫిలాటు రెండువందల సంచార ప్రచార యూనిట్లు, మహిళల హోదాకు, పాత్రకు సంబంధించిన చలన చిత్రాలను గ్రామ ప్రాంతాలలోనూ, పట్టణాలు ఉన్న ప్రాంతాలలోనూ ప్రదర్శిస్తున్నాయి.

ఈ సంవత్సరం పొడుగునా నిర్వహించడానికి రూపొందిన కార్యక్రమాన్ని చాలావరకు దేశంలోని మహిళల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించడం జరిగింది. అయితే, దేశంలోని మహిళల హోదా గురించి విదేశాలలో సరైన అభిప్రాయం కుదుర్చడానికి కూడా కృషి జరుగుతున్నది. విదేశాలలోని మన రాయబారి కార్యాలయాలు, ఇతర సంస్థల ద్వారా ఇందుకు చర్యలు తీసుకొన్నారు. సాంస్కృతిక వ్యవహారాల భారతీయ మండలివారూ, భారతీయ కల్చరల్ యాత్రాభివృద్ధి సంస్థవారూ ఇందుకోసం తగిన కార్యక్రమాలను రూపొందిస్తున్నారు.

మహిళలకు వివిధ రంగాలలో నూతన ఎత్తులు కల్పించడానికి సంబంధించిన కార్యక్రమాలు రూపొందించడంతోపాటు మహిళలకు సంబంధించిన చట్టాలను సవరించడం గురించి కూడా ఆలోచించడం జరిగింది. సమానమైన లేక ఒకేవిధమైన పనిచేసే స్త్రీ, పురుషులకు సమానవేతనం లభించేలా చూచేందుకు ఒక ఆర్డినెన్సు జారీ అయింది. భార్యభర్తలు పరస్పర అంగీకారంతో విడాకులు పొందడానికి వీలు కల్పించేందుకు కేరళ ప్రభుత్వం చర్యలు తీసుకొన్నట్లు తెలుస్తున్నది. 1961 నాటిపరిశీలనకు సవరణలు చేయడం కేంద్రం కూడా అమలుజరపడానికి కూడా చర్యలు తీసుకోవడం జరిగింది. ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం అధికారులకు ఇందుకు అవసరమైన ఉత్తర్వులు జారీచేసింది. వరకట్నవిషేధ చట్టాన్ని కఠినతరం చేసే నట్లు అమృతసర్‌లో ఇటీవల జరిగిన ఒక సమావేశంలో పంజాబ్ ముఖ్యమంత్రి ప్రకటించారు. కట్నం ఇవ్వడం, లేక పుచ్చుకోవడాన్ని శిక్షార్హమైన నేరంగా పరిగణించాలని బీహార్ ప్రభుత్వం తలపెట్టింది. ఈ నేరానికి జైలుశిక్ష, జుల్మానా రెండూ విధించడం జరుగుతుందని ప్రకటించింది. ప్రస్తుత చట్టం ప్రకారం ఈ నేరానికి జుల్మానా లేక జైలుశిక్ష ఏదో ఒక్కటే విధించడానికి వీలున్నది. కట్నం తీసుకొని రానందుకు భార్యను వేధించే భర్తను శిక్షించడానికి వీలుగా ఒరిస్సా ప్రభుత్వం ఈ చట్టాన్ని సవరించింది.

ప్యాక్టరీలు, తోటల చట్టంక్రింద కనీసం యాభై మంది స్త్రీలు పనిచేసే ప్రతి ప్యాక్టరీలో యజమానులు ఒక ఊయలను ఏర్పాటుచేయవలసి ఉన్నది. కాగా, ఈ కనీసం సంఖ్యను ముప్పైకి తగ్గించాలని ఉద్దేశిస్తున్నారు.

మహిళా సంక్షేమానికి ప్రత్యేక విభాగం

మహిళా సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికీ, అంతర్జాతీయ మహిళా సంవత్సర కార్యకలాపాలను సమన్వయం చెయ్యడానికీ గానూ కేంద్ర రాష్ట్రాంక సంక్షేమశాఖలో విడిగా ఒక విభాగాన్ని ఏర్పరిచారు.

అవకాశాలు, హోదా విషయంలో స్త్రీలకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టడానికి ఒక్క ప్రభుత్వం జరిపే కృషి మాత్రమే సరిపోదు. ఈ విషయంలో స్త్రీ, పురుషులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గట్టిగా పాటుపడడం అవసరం. ఈకృషి సఫలమైయ్యేది అప్పుడే. ఇందువల్ల ఈ సంవత్సరంలో జరిగే కృషిని, తీసుకొనే చర్యలను స్వచ్ఛంద సంస్థల కృషితో సమన్వయపరచడానికి ప్రయత్నం జరుగుతున్నది.

దేశంలో మహిళల హోదా గురించి ఏర్పాటైన సంఘం చేసిన సిఫారుసులలో గమనించదగ్గ విషయాలుకొన్ని ఉన్నాయి. సామాజిక దృక్పథాలలో మార్పు రావడం అంత శీఘ్రంగా జరిగే పనికాదు. అయితే ఈ మార్పును స్వచ్ఛందమైనలేక ఎత్తకం ప్రకారం జరిగే కృషిద్వారా శీఘ్రతరం చెయ్యడం అవసరం. ప్రభుత్వం, ప్రజలు (ముఖ్యంగా మహిళలకు సమానత లభించాలీ అని నమ్మేవారు.) ఈ బాధ్యతను పంచుకోవాలి. ప్రజలు, వివిధ సంస్థలు - ముఖ్యంగా మహిళా సంస్థలు - బహుదార్యాత్వం, కట్నం బాల్య వివాహాలు, మొదలైన సాంఘిక దురాచారాల నిర్మూలనకు జరుగుతున్న కృషిలో పాల్గొని ఈ కృషివల్ల ప్రజాశ్రేయాన్ని సముఖంచెయ్యడం అవసరం వ్యూహాత్మకమైన ఈ బాధ్యతను ప్రజా సంస్థలు, చట్టాలను, రూపొందించిన శాసనసభ్యులు, అమలు పరిచే ప్రభుత్వం పంచుకొని, కలసికట్టుగా కృషి జరపాలి అని ఈ సంఘం సిఫార్సు చేసింది.

తరతరాలుగా మహిళలకు జరుగుతున్న అన్యాయం మహిళలలో స్వేచ్ఛా భావాన్ని సృజనాత్మక శక్తిని అణచివేసింది. ఈ అన్యాయాన్ని అరికట్టడానికి అంతర్జాతీయ మహిళాభ్యుదయ సంవత్సరం పరిదర్శింగా నూతనోత్సాహంతో ప్రారంభమైన ఈ కృషి యావత్తు మళ్ళీ మరో సంవత్సరాన్ని మహిళాభ్యుదయం కోసం ప్రత్యేకించే అవసరం లేనంత దాకా కొనసాగవలసింది.

స్వాతంత్ర్య పరిణామము

(శివ పేజీ తరువాయి)

"ప్రేమ," స్వాతంత్ర్యతను విస్తరిస్తుంది మంగళం. యీ శక్తి మరియు ప్రేమ మధ్యలో వుండి, ప్రబలమైన "ఆకర్షణను" పేరు చేసి. "ఏ సర్" "న ను ఉగ్రతరం చేస్తుంది. ఈ ద్వంద్వావస్థలోనే మంగళ కిరణములు సోకి. మానవ ప్రపంచంలో సౌందర్యము, ప్రాణోత్సాహ్యం యొక్క మేఘములమాదిరి విచిత్రమై వెలుగొందుతుంది.

మనోపాటు యితరులు. స్వార్థంతో పాటు ప్రేమల యొక్క సంఘాత మేవట వుంటుందో. అద్భుత మంగళం యొక్క రక్షణచేయడం చాలా సుందరంగానూ, కఠినంగానూ వుంటుంది. కవిత్వమెలా సుందరంగానూ, కఠినంగానూ వుంటుందో. అలాగే కఠినంగానూ, సుందరంగానూ వుంటుంది.

కవి, ఏ భావలో కవిత్వాన్ని ప్రకటించాలనుకుంటాడో, ఆ భావము అతడు సృష్టించినది కాదు. కవి, జన్మించడానికి చాలా కాలమునకు ముందే. ఆ భావ తన స్వతంత్రావస్థ నొక దానిని గడిపివేసింది కవి, ఏ భావాన్ని ఏ విధంగా వ్యక్తం చేయాలనుకుంటాడో, భావ సరిగ్గా ఆ విధమైన మార్గంలో వుండకపోవచ్చు. ఆ సమయంలో కవి యొక్క భావ స్వాతంత్ర్యతలో మరియు భావ ప్రకటనా పాయంలోని స్వాతంత్ర్యతలో ద్వంద్వముంటుంది. ఒక వేళ ఆ ద్వంద్వం కేవలం ద్వంద్వాకారంలోనే పాఠకుల దృష్టిలో పడ్డచో. పాఠకులు కావ్యాన్ని నిందిస్తూ—"భావంలో భావ కలవలేదని అంటారు. ఇట్టి విషయంలో మాటలు అర్థ గ్రహణ మయినప్పటికిని. అది హృదయాన్ని సంతృప్తిపరచలేదు. ఏ కవి భావ స్వాతంత్ర్యతనూ భాషా స్వాతంత్ర్యతనూ అవిభాజ్యద్వంద్వాన్నుంచి కాపాడి. సౌందర్యరక్షణచేసాడో. అతడు సమ్మదౌతాడు. ఏది చెప్పాలనుకుంటామో. అది సంపూ

(మిగతా శివ పేజీలో)



మీరు
మీ రిక్షాకి ర్యాలీ
ఇంజన్ ఆర్‌టి 35
బిగిస్తే బాగుంటుందని
అనుకుంటున్నారా?



అయితే అది సాధ్యమే మరి.

ర్యాలీ ఇంజన్ ఆర్‌టి 35, రిక్షావాళ్ళ స్థితిగతుల్లో ఎంత శీఘ్రమైన మార్పుల్ని తెస్తుందో చూసి సంతోషించి, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు రిక్షావాళ్ళకు, జాతీయం చేయబడిన బ్యాంకుల ద్వారా, ర్యాలీ ఇంజన్ ఆర్‌టి 35, రిక్షాలకు బిగించుకునే నిమిత్తం వాళ్ళకు తేలిక షరతులపైన వెంటనే అప్పు యిచ్చే ఏర్పాట్లు త్వరలో చేయబోతున్నారు. మీరు కూడా తలుచుకుంటే, యీ అదృష్టవంతులైన రిక్షావాళ్ళలో ఒకరు కావచ్చు. పూర్తి వివరాల కోసం యివాళే కలుసుకోండి—

ర్యాలీ ఇంజన్ విక్రేత:

సూర్యా ఇంజనీరింగ్ కంపెనీ,
తిమ్మన్నపేట, గోల్ బంగ్లా పోస్టు, శ్రీకాకుళం జిల్లా.

శేఖర్ ఇంజనీరింగ్ ఎంటర్‌ప్రైజెస్,
పెద్దాపురం స్పిన్నింగ్ మిల్లింగ్, మెయిన్ రోడ్డు, విజయవాడ.

కృష్ణ సత్యా ఎంటర్‌ప్రైజెస్,
వెంకటకృష్ణపురం, బాపట్ల

లారెన్స్ ఎంటర్‌ప్రైజెస్,
1-1-686, గాంధీ నగర్, హైదరాబాదు 500 048

ఆర్కో ఎంటర్‌ప్రైజెస్,
గాంధీ నగర్, నెల్లూరు

ర్యాలీ ఇంజన్ RT35

ర్యాలీస్ ఇండియా లిమిటెడ్,
కంపెనీరింగ్ డివిజన్, 21, రెడ్‌హిల్స్ స్ట్రీట్, మద్రాసు-600 001

U-RE-3-TEL